RNI:TS-28-0030298

# తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 290 బుధవారం, నవంబర్ 11, 2026 , పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# టీజీపీఎస్సీ ప్రక్షాళన..

## యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దుతాం

### : సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్10:** టీజీపీఎస్సీని యూపీఎస్సీ తరహాలో పారదర్శకంగా, సమర్థంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో కమిషన్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని విమర్శించారు. గ్రూప్-1 నియామకాల ప్రక్రియలో ఎదురైన వివాదాలు, న్యాయపరమైన పరిణామాలను వివరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న డీఎస్పీలు అధికారాన్ని ప్రజాసేవకు



వినియోగించాలని, బాధితుల ఫిర్యాదులను ఓపికగా విని న్యాయం చేయాలని సూచించారు. శిక్షణలో ప్రతిభ చూపిన అధికారులకు మెడల్స్ అందజేశారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో పారదర్శకంగా, సమర్థంగా పనిచేసే సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. గతంలో టీఎస్‌పీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని, కమిషన్ బోర్డులో సరైన అవగాహన, అనుభవం లేని వ్యక్తులను నియమించడం వల్లే నియామక ప్రక్రియలో గందరగోళం ఏర్పడిందని విమర్శించారు.

## కరవుతో ఇబ్బందుల్లో రైతులు..

### పంట రుణాల రీషెడ్యూల్‌కు భట్టి ఆదేశాలు



**హైదరాబాద్, నవంబర్ 10:** రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు (మంగళవారం) ప్రజాభవన్‌లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని.. రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలని... అర్హులైన రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని ఆదేశించారు.రబీ సీజన్‌కు కొత్త పంట రుణాలను సకాలంలో అందించాలని భట్టి సూచించారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి ఉండకూడదని తెలిపారు. విద్య, గృహ రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా ఉండాలని నిర్దేశించారు. ఎంఎస్ఎంఈ, మౌలిక సదుపాయాల రంగాలకు రుణాలు పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని.. 111 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలకు రుణాలు అందించాలని.. పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యానికి ఆర్థిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.అదనపు ఉపాధి కల్పించేలా చర్యలురైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు.

## 416 గ్రామాల్లో భూ లీసర్వే పూర్తి..

### భూదార్ నంబర్ల కేటాయింపుపై పొంగులేటి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, నవంబర్10:** భూ రీసర్వే వల్ల చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదానికి కారణం కాకూడదని అధికారులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో భూ రీసర్వే పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కులు, కచ్చితమైన హద్దులే లక్ష్యమని పేర్కొన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూదార్ నంబర్ల కేటాయింపు వేగవంతం చేయాలని ఆదేశించారు. తరతరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు.అధికారులంతా పారదర్శకత, కచ్చితత్వంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి పొంగులేటి కోరారు. తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర భూ రీసర్వే వెయ్యి గ్రామాలు దాటిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 416 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. భూ యజమానుల ప్రయోజనాలకే సర్వేలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగానే భూ సర్వే ప్రారంభించాలని పేర్కొన్నారు. సర్వే పూర్తయ్యాక భూ యజమానులకు తప్పనిసరిగా నోటీసులు ఇవ్వాలని తెలిపారు.అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు భూ యజమానులకు అవకాశం కల్పించాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# తెలంగాణా గ్లోబల్ సమ్మిట్ ..

## హాలీవుడ్, బాలీవుడ్ సినీ ప్రముఖులకు ఆహ్వానం..

**హైదరాబాద్, నవంబర్10:** హైదరాబాద్‌లో రానున్న డిసెంబరు 7 నుంచి నిర్వహించనున్న గ్లోబల్ సమిట్‌లో భాగంగా రెండు రోజులపాటు అంతర్జాతీయ వాతావరణ సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. తాజాగా సచివాలయంలో ఈ సదస్సు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే సన్నద్ధత, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచడం, హరిత పెట్టుబడులను ప్రోత్సహించడం వంటి అంశాలు సదస్సులో ప్రధానంగా చర్చకు వస్తాయని మంత్రి స్పష్టం చేశారు.దేశ, విదేశాల నిపుణులతో పాటు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొంటున్న హాలీవుడ్, బాలీవుడ్ సినీ ప్రముఖులను కూడా ఆహ్వానించాలని అధికారులకు



సూచించారు. కేంద్ర మంత్రులు, నార్వే, డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాల రాయబారులను ఆహ్వా నించే ప్రతిపాదన కూడా ఉందని ఆయన తెలిపారు. కరవు ప్రభావం ఎక్కువగా ఉండే వర్గాలను ఆదుకోవడం, భద్రత, వ్యవ సాయం, ప్రజల జీవనోపాధి వంటి అంశాలపై కూడా సదస్సులో ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు.వేసవి కాలంలో పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకో వాలని, తాగునీరు, విద్యుత్ అవసరాలు పెరిగే అవ కాశాన్ని అంచనా వేసి సన్నద్ధం కావాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికా రులకు ఆదేశించారు. వేసవి తీవ్రంగా ఉండే నెలల్లో సహా యక చర్యల కోసం ముఖ్యమంత్రి నెలకు రూ.వెయ్యి కోట్లు కేటా యిస్తామని చెప్పినట్లు గుర్తు చేస్తూ, దానికి అనుగుణంగా వ్యూ హాలు రూపొందించాలని సూచించారు.రాష్ట్రంలో ఇప్పటికే చేప ట్టిన భూగర్భ జలాల పునరుద్ధరణ, సూక్ష్మసేద్యం,అన్నారు.

### 'నాకు ఇష్టం లేకపోయినా బలవంతంగా ఓకే చెప్పా'..

# ప్రధాని పదవిపై సోనియాగాంధీ

**న్యూఢిల్లీ:** ప్రధాని పదవి చేపట్టడం తనకు ఏ మాత్రం ఇష్టం లేదని, కానీ సీనియర్ నేతల ఒత్తిడితో బలవంతంగా ఒప్పుకున్నానని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ వెల్లడించారు. ఈ మేరకు తన ఆత్మకథలో ఆసక్తికర అంశాలను రాసుకున్నారు. పదవి వద్దని ఓవైపు తన మనసు దృఢంగా చెప్పిందని, మరోవైపు బాధ్యతను వదిలేస్తే ఎదురయ్యే పరిణామాలను మెదడు హెచ్చరిం చిందని తెలిపారు. ఆ ఊగిస లాటలో స్పష్టమైన నిర్ణయం తీసుకోడానికి తనలో తాను ఓ యుద్ధం చేశానని ఇరవయ్యేళ్ల కిందటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు.ఆమె రాసిన ఆత్మకథ 'బిలాంగింగ్ : ఎ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకం మంగళవారం విడు దలైంది. కుటుంబంలో చోటుచేసుకున్న సంఘటనల నుంచి రాజ కీయాల్లో పోషించిన పాత్రల వరకు తన జీవిత ప్రయాణంలో ఎదురైన ఘట్టాలను ఆమె అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2004 సార్వత్రిక



ఎన్నికల తర్వాత ప్రధాని పదవిని తిరస్కరించడానికి గల కారణాలను వివరించారు. ప్రధాని పదవిని సోనియాగాంధీ ఎందుకు తిరస్కరించారో ఆమె మాటల్లోకి తెలుసుకుందాం..ఆ ఎన్నికలు జరగడానికి చాలా నెలల ముందే తాను ప్రధాని పదవి చేపట్టవద్దని నిర్ణయిం చుకున్నానని, ఇదే విషయం తన పిల్లలకూ చెప్పానని సోని యాగాంధీ అన్నారు. వాళ్లకు తమ నానమ్మ, నాన్న హత్యలు చూ సిన తర్వాత తాను ప్రధాని కావడం ఇష్టంలేదని చెప్పారు. ప్రధాని హోదా తమ కుటుంబానికి ప్రమాదమని వారు భావి ంచారని అన్నారు. అయితే పార్టీ నేతలకుగానీ, ప్రజలకుగానీ మొదట తన నిర్ణయాన్ని వెల్లడించలేదని చెప్పారు. ఎన్నికల వేళ పార్టీని ఐకమత్యంగా ఉంచడం గురించే తాను ఆలోచించానని సోనియాగాంధీ అన్నారు.ఎన్నికలు సజావుగా పూర్తయి తమ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నప్పుడు తన ముందు సముద్రమంత సమస్య కన్పించిందని సోనియా తెలిపారు. ప్రధాని పదవి చేపట్టాలనే ఆలోచనను తాను పూర్తిగా వ్యతిరేకించానని, కానీ అది చెబితే పార్టీ నేతలు ఎంతగా బాధపడతారో కూడా తెలుసని ఆ సమయంలో నా భావోద్వేగాలు పేర్కొన్నారు.

## ఉస్మానియాకు సీఎం ప్రకటించిన

## రూ.వెయ్యి కోట్లు ఏమయ్యాయి?

### : కవిత



**హైదరాబాద్, నవంబర్ 10:** ఉస్మానియా యూనివర్సిటీలో నాన్‌టీచింగ్ ఉద్యోగుల ధర్నా కొనసాగుతోంది. ఈ ధర్నాలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత పాల్గొని.. మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు. ఉద్యోగులను ఉస్మానియా వీసీ పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వానికి గులాం గిరి చేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు.ఏడాదిన్నరగా ఉస్మానియా నాన్ టీచింగ్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నాన్‌టీచింగ్ ఉద్యోగుల కోసం పర్మినెంట్ ఉద్యోగులు పోరాటం చేయడం అభినందనీయమన్నారు. వర్సిటీల్లో ప్రొఫెసర్లు, ఉద్యోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉస్మానియా నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలపై యూనవర్సిటీ ఛాన్సలర్‌గా ఉన్న గవర్నర్ కోరారు.

### ఒక్క మాటతో చమురు ధరల్ని

# నేలకు దించిన ట్రంప్..!



**అమెరికా:** అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా గత కొన్ని నెలలుగా చమురు ధరలు ఆకాశాన్నం టుతు న్నాయి. ఈ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పం దం కుదిరితే చమురు ధరలు తగ్గుతాయని ప్రప ంచ దేశాలు ఎదురు చూస్తున్నాయి. అయితే అది మాత్రం సాధ్యం కాలేదు. ఇలాంటి సమయంలో అమెరికా మధ్యంతర ఎన్నికలు రావడం, అందులో ట్రంప్ పార్టీ రిపబ్లికన్లు చిత్తుగా ఓటమి పాలవ్వడంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. దీంతో ఇరాన్ వార్ విషయంలో ట్రంప్ రూటుమార్చారు.మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ల ఓటమికి ఇరాన్ వార్ కూడా కారణమంటూ ఇప్పటికే అంగీకరించిన ట్రంప్.. ఇవాళ మరో అడుగు ముందుకేసి ఇకపై ఇరాన్ పై దాడులు ఉండకపోవచ్చంటూ మరో ప్రకటన చేశారు. దీంతో ఒక్కసారిగా అంతర్జాతీయ చమురు ధరలు క్షీణించాయి. ఏకంగా మూడు నెలల కనిష్టానికి దిగజారి బ్యారెల్ కు 90 డాలర్లకు పడిపోయాయి. ఇవాళ్టి ట్రేడింగ్ లో బ్రెంట్ క్రూడ్ ధర 3.3 శాతం తగ్గింది. ట్రంప్ ప్రకటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు సద్దుమణగవచ్చని భావించిన ట్రేడర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో చమురు ధరలు తగ్గుతున్నాయి.అంతకు ముందు ఇరాన్ లో దాడుల కొనసాగింపుపై ట్రంప్ కీలక ప్రకటన చేశారు.

# స్థానిక ఎన్నికల విజయంతో విర్రవీగొద్దు..

## 2029 ఎన్నికలే లక్ష్యం

### : సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్10:** స్థానిక సంస్థల ఎన్నికల విజయాన్ని చూసుకొని గర్వంతో విర్రవీగొద్దని మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఒద్దికగా ఉండాలని.. భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని వారికి సూచించారు. ఇంకా చాలా జాగ్రత్తగా ఉండాలని వారిని అప్రమత్తం చేశారు. మనం ప్రజలకు మేలు చేయాలని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారితో చర్చించారు. పలు కీలక విషయాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



చేశారు. 2029 ఎన్నికలపై దృష్టి పెట్టాలని.. ఆ దిశగా అందరం పని చేయాలని అన్నారు. ఇక కూరగాయల ధరలు తగ్గాయని.. బియ్యం ధరలు కూడా తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలకు ధరల భారం ఉండకూడదని అన్నారు. మనం చేసే ప్రతి ప్రయత్నం ప్రజలకు ఉపయోగపడాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాత సొసైటీ ఎన్నికలు ఉంటాయని.. అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ ఎన్నికలు పూర్తయిన తర్వాత మనమంతా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు.బియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో రైతు బజార్లలో ధర తగ్గించి బియ్యం విక్రయిస్తున్నామని ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆర్నబ్, మురసు తుఫాన్ నేపథ్యంలో కర్ణాటక, తెలంగాణ నుంచి వచ్చిన సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణకు బాగా పని చేశారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. సీఎం చంద్రబాబు ఫోన్ చేయడంతో.. ఆయా రాష్ట్రాల నుంచి విద్యుత్ సిబ్బంది ఏపీకి వచ్చారని వివరించారు.

# గాలిగూడెం మీదగా గండిచేరు వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

■ రైతుల సమన్వయకర్త పాండు నాయక్

**షాద్‌నగర్, నవంబర్ 11 ( తెలంగాణ డైలీ న్యూస్ )**

నుంచి గాలిగూడెం మీదుగా గండిచేరు వరకు తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, లేకపోతే పరిధిలోని పది గ్రామాల ప్రయాణికులు రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని రైతుల సమస్యల కన్వీనర్ పాండు నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరక పది గ్రామ పంచాయతీ ల రైతుల తరఫున ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించను న్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సరైన రవాణా వసతులు లేకపోవడంతో నిత్యం ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో గత కొంతకాలంగా ఎల్-నినో ప్రభావం వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దిగుబడులు తగ్గి రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆయన తెలిపారు. పండించిన కొద్దిపాటి కూరగాయలు, ఆరుతడి పంటలను దగ్గరలోని మార్కెట్లకు తరలించడానికి రవాణా సౌకర్యం అందుబాటులో లేకపోవడం రైతులకు పెద్ద శాపంగా



మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి పంటలను విక్రయించుకోలేక నష్టపోతున్న రైతులు, ఉపాధి నిమిత్తం వేరే దారి లేక పట్టణాలకు వలస కూలీలుగా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. షాద్‌నగర్ నుండి గండిచేరు వరకు అదనంగా ఉన్న 7 కిలోమీటర్ల మార్గంలో ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం రెండు ఆర్టీసీ బస్సు ట్రిప్పులను పునరుద్ధరిస్తే ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. దీనివల్ల నంద్యతండా, గోగ్వానాయక్ తండా,భాజ్యనాయక్ తండా, అడవివెంకటా పూర్, లింగంపల్లి, తిరుమలాపూర్, రాంపూర్, ఇప్పాయపల్లి, ఇర్లవాగు తండా బండమీది తండా ప్రాంతాల ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని విలేకరులకు వివరించారు. రైతులను వలస బాట పట్టించకుండా గ్రామాల్లోనే వారి పంటలకు తగిన మార్కెట్ వసతితో పాటు నిరంతర బస్సు సౌకర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి ఈ రూట్‌లో బస్సులు నడపడం ద్వారా ప్రయాణికులకు, రైతులకు కలగబోయే ఇబ్బందులను నివారించాలని పాండు నాయక్ కోరారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ సంపూర్ణ మద్దతు.

**ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి: బాలు యాదవ్**

**వనపర్తి బ్యూరో నవంబర్ 10**



వనపర్తి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ధర్నా కార్యక్రమానికి భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు సంఘీభావం ప్రకటించారు. ధర్నాలో ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యోగులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీఎంఎస్ పాలమూరు విభాగ ప్రముఖ్ బాలు యాదవ్ మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా కరోనా సమయంలో వారు అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.అయినప్పటికీ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతోపాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, తగిన వేతనాలు, మెరుగైన సేవా పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల హక్కుల సాధన కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని బాలు యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ వనపర్తి జిల్లా కన్వీనర్ బాలకృష్ణ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, శివసాయి తదితర బీఎంఎస్ నాయకులు పాల్గొని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.కార్మికుల హక్కులే లక్ష్యం.. కార్మికుల సమస్యల పరిష్కారమే పోరాటం అని నాయకులు పేర్కొన్నారు.

# పేద కుటుంబానికి అండగా కేటీఆర్..

**- గౌతమ్‌కు ఉచితంగా కంటి క్యాన్సర్ చికిత్స అందిస్తామని హామీ**

**పరిగి, నవంబర్ 1 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన గొల్ల గౌతమ్ గత కొద్ది రోజులుగా కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, గౌతమ్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గుర్తించి వారికి అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో గౌతమ్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) వద్దకు తీసుకెళ్లి పరిస్థితిని వివరించగా, స్పందించిన కేటీఆర్ గౌతమ్‌కు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్సను ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదని పేర్కొన్నారు. గౌతమ్ చిన్న వయసులోనే కంటి క్యాన్సర్‌తో బాధపడుతుండటం బాధాకరమని, బాలుడికి



మెరుగైన వైద్యం అందించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. వెంటనే వైద్య పరీక్షలు జరిపించి, పూర్తి చికిత్సను ఉచితంగా అందిస్తామని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, తమ నియోజకవ ర్గానికి చెందిన గౌతమ్ కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించారని తెలిపారు. పేద ప్రజల కష్టాలను తీర్చడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని, గౌతమ్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటాడనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు ముందుకొచ్చి ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చిన కేటీఆర్‌కు, తమను ఆయన వద్దకు తీసుకెళ్లి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి గౌతమ్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమలాంటి పేద కుటుంబానికి ఈ సాయం మరువలేనిదని పేర్కొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 10**

నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు, తూప్రాన్ మండలంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం నుంచి రీజినల్ రింగ్ రోడ్డు అథారిటీ అధికారులతో గూగుల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూముల వివరాలు, యాజమాన్య హక్కులు, రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన భూ యజమానులను గుర్తించాలని తెలిపారు.భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం పరిహారం అందించి, వారి ప్రయోజనాలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి గఫర్ , సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట్ సమీపంలో ఘోర ప్రమాదం.

**- పోలీస్ వాహనం బోల్తా.. ఎస్ఐ, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు**

**పరిగి, నవంబర్ 1 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**

వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్ సమీపంలో పోలీస్ వాహనం బోల్తా పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కు సంబంధించి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో భాగంగా వేగంగా వెళుతున్న పోలీస్ వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో పరిగి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ 3 సత్యనారాయణతో పాటు డ్రైవర్ ఉన్నట్లు సమాచారం.వాహనం బోల్తా పడటంతో అందులో ఉన్న పోలీసు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దఎత్తున శబ్దం రావడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై ప్రమాద స్థలానికి పరుగులు తీశారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.వాహనంలో ఇరుక్కుపోయి తీవ్రంగా క్షతగాత్రులైన ఎస్ఐ సత్యనారాయణ, డ్రైవర్‌ను బయటకు తీశారు. అనంతరం



బాధితులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనంలో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఇద్దరికీ ప్రాథమిక చికిత్సను విజయవంతంగా అందించారు. అయితే, గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది వెంటనే వారిని హైదరాబాద్ నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో క్షతగాత్రులకు వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాద వార్త తెలియడంతో స్థానిక పోలీసు శాఖలోను, రాజకీయ వర్గాలలోను ఒక్కసారిగా తీవ్ర ఆందోళన నెలకొంది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఓటర్లకు మరో అవకాశం

**అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 10** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ -2026లో భాగంగా గైర్హాజరు వలస వెళ్లిన మరణించిన డూప్లికేట్గా గుర్తించి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మెదక్ పట్టణంలోని దయారాలో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను తిరిగి పూరించి, సంబంధిత దీూాకుసమర్పించాలన్నారుగైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్గా గుర్తించి నప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు,గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం జరుగుతుందన్నారు.ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఎలక్ట్రోరల్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ, నిర్దేశిత అనుబంధంప్రకటనతో పాటు పూర్తి చేసిన, సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత కు స్వయంగా (లేదా) కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా అందజేయవచ్చన్నారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడంతో పాటు, డూప్లికేట్ ఓటరు నమోదుకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల తీవ్ర నిర్లక్ష్యం.. వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు..

■ తాగునీరు రోడ్లపాలు.. పట్టించుకోని అధికారులు

■ నీటి పొదుపు ప్రకటనలకే పరిమితమా?..

**కొండుర్గ్,నవంబర్ 11 ( తెలంగాణ డైలీ న్యూస్ ):**

ఎల్నీనో ప్రభావంతో?తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ఒకవైపు స్పష్టమైన సూచనలు వెలువడుతున్నా యి. నీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. అయితే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామంలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా తయారైంది.చిన్న ఎల్కిచర్ల గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న విలువైన తాగునీరు విచ్చలవిడిగా వృథా అవుతున్న దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి. వీధుల్లో పైపులైన్ల లీకేజీలు, పొంగిపొర్లుతున్న ట్యాంకుల కారణంగా వేలాది లీటర్ల సురక్షితమైన నీరు వృథాగా డ్రెయిన్లలోకి చేరుతోంది. కూతవేటు దూరంలో ఉన్న హైదరాబాద్ మహానగరంలో తాగునీటి కొరతతో ప్రజలు



ఇబ్బందులు పడుతుంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఇలా విలువైన తాగునీటిని రోడ్లపాలు చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటి వృథా వ్యవహారంలో పూర్తిగా అధికా రుల నిర్లక్ష్యమే కనిపిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నీటి సరఫరానుపర్యవేక్షించాల్సిన అధికారులు మం డల స్థాయి యంత్రాంగం ఈ సమస్యపై దృష్టి సారించకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన యంత్రాంగమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని



ప్రశ్నిస్తున్నారు. కావున సంబంధిత మిషన్ భగీరథ ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు తక్షణమే స్పందించి చిన్న ఎల్కిచర్ల గ్రామంలో జరుగుతున్న నీటి వృథాను అరికట్టాలని, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత - సవాల్‌గా మారుతున్న ఫామ్‌హౌస్ పార్టీలు



**హైదరాబాద్ :**

బిడ్డలపై ఆ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కలలు కంటారు. కానీ ఆ కలలన్నీ కల్లలవుతున్నాయి. చేతిలో పుస్తకాలు పట్టుకోవాల్సిన విద్యార్థులు మత్తులో మునిగి తేలుతున్నారు. కాలేజీకి వెళ్తున్నామంటూ ఇంటి నుంచి బయలుదేరి మధ్యలో దారి తప్పుతున్నారు. నగర శివారు ప్రాంతాల్లో బర్త్ డే పార్టీల పేరుతో ప్రాణాంతకమైన వ్యసనాలకు బానిసలవుతున్నారు. ఫ్రెండ్?షిప్ పేరుతో మొదలైన పరిచయాలు, సరదాగా రుచి చూసిన అలవాట్లు, వాళ్ల జీవితాలను మత్తుకు చిత్తు చేస్తున్నాయి.నగర శివార్లలో ఇటీవల జరిగిన ఫామ్?హౌస్? కేసులే అందుకు నిదర్శనం. వరుసగా వెలుగు చూసిన ఈ ఫామ్‌హౌస్ పార్టీ కేసులు, విద్యార్థులపై దాని ప్రభావంపై అందోళన వ్యక్తమవుతోంది. మరి దీనిపై నిపుణులు చెబుతున్నదేంటి? పిల్లలను మత్తు బారిన పడకుండా తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి ఈ కథనంలో తెలుసుకుందాం.రోజుకు 10-15 ఫిర్యాదులుచదువుకోవాల్సిన వయసులో కొందరు విద్యార్థులు మత్తుకు బానిసలవుతున్నారు. సిగరెట్‌తో మొదలవుతున్న అలవాటు క్రమంగా మద్యం, గంజాయి వాడకం వరకు వెళ్తోంది. ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమవుతుందిలే అనే ఆలోచనే చివరకు వ్యసనంగా మారుతోంది. నగర శివారు ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులకు రోజూ 10 నుంచి 15 ఫిర్యాదులు అందుతున్నాయి. వీటిలో ఎక్కువగా యువత, విద్యార్థులే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆపరేషన్ కవచ్ పేరిట పోలీసులు చేసిన తనిఖీల్లో ఈ ఏడాది ఇప్పటివరకు రెండు వేల మందికి పరీక్షలు నిర్వహించగా, 1400 మంది మత్తు పదార్థాలు తీసుకున్నట్లు నిర్ధారణ కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఒకేసారి 108 మంది విద్యార్థులు అదుపులోకిమరోవైపు నగర శివార్లలోని ఫామ్‌హౌస్‌లు కూడా పోలీసులకు సవాలుగా మారుతున్నాయి. పుట్టినరోజు వేడుకలు, వీకెండ్ పార్టీలు, స్నేహితుల కలయికల పేరుతో కొందరు యువకులు మత్తు పదార్థాలకు దగ్గరవుతున్నారు. చేవెళ్ల సమీపంలోని ఓ ఫామ్‌హౌస్‌పై దాడి చేసిన పోలీసులు ఏకంగా 108 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో నలుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది. కుటుంబాలకు దూరంగా హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు స్నేహితుల ప్రభావంతో ఇలాంటి చెడు అలవాట్లకు లోనవుతున్నట్లు పోలీసులు గుర్తించారు.డబ్బుకు ఆశపడి గంజాయి విక్రయండ్రగ్స్ వినియోగంతో పాటు వాటి సరఫరా కూడా పోలీసులకు సవాలుగా మారుతోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో కొందరు విద్యార్థులే విక్రేతలుగా మారుతున్నారు. విద్యాసంస్థల్లో పని చేసే కొందరు సిబ్బంది సైతం డబ్బుకు ఆశపడి గంజాయి విక్రయిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ విక్రయించే ముఠాలపై నిఘా పెట్టడం, వారి నెట్‌వర్క్‌ను గుర్తించడం పోలీసులకు కష్టంగా మారుతోంది. డ్రగ్స్ సరఫరా చేసే వారిని పట్టుకోవడానికి డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి ఆధారాలు సేకరించాల్సి వస్తోంది.“2000 మందిని టెస్ట్ చేస్తే అందులో 1400 మందికి పాజిటివ్? వచ్చింది. అనుమానితులుగా చెక్ చేసిన వారిలో 60 శాతం వరకు డ్రగ్స్?కు బానిసైనట్టు తేలింది. ఈ డ్రగ్ ?ముఠాలను పట్టుకోవాలంటే చాలా కష్టం. 5 నుంచి 6 నెలల పాటు ప్రత్యేక ఆపరేషన్? నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రగ్ సరఫరా చేసే అతన్ని పట్టుకోవాలంటే చాలా కష్టంగా మారింది.” - రెడ్డన్న, విశ్రాంత ఎస్పీప్రమాదంలో పిల్లల భవిష్యత్తుడ్రగ్స్‌కు అలవాటుపడిన విద్యార్థులను గుర్తించడమే కాదు, వారిని ఆ వ్యసనం నుంచి బయటపడేయడం కూడా అంతే ముఖ్యం. పిల్లలు మత్తుకు బానిసలయ్యారనే విషయం తెలిసినా పరువు పోతుందనే భయంతో కొందరు తల్లిదండ్రులు చికిత్స చేయించేందుకు వెనకాడుతున్నారు. ఈ వైఖరి పిల్లల భవిష్యత్తునే ప్రమాదంలో పడేస్తోంది.ఇది ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. పిల్లలతో స్నేహపూర్వక బంధాన్ని పెంపొందించుకోవాలని సూచిస్తున్నారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్థులుగా చూడటమే కాదు, వారికి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా సరైన చికిత్స అందించాలి. అదే సమయంలో మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న ముఠాలపై మోపితేనే యువత భవిష్యత్తును కాపాడగలమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# యాక్సిడెంట్‌లకు అడ్డాగా 'రాజీవ్ రహదారి' - ఆగని రోడ్డు ప్రమాదాలు, మరణాలు!

**హైదరాబాద్ :**



రాజీవ్ రహదారి రోడ్డు ప్రమాదాలకు కేంద్రంగా మారుతోంది. ఉత్తర తెలంగాణను రాజధానితో అనుసంధానించడానికి, పరిశ్రమలకు ముడి పదార్థాలను రవాణా చేయడానికి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లోని ముఖ్యమైన ప్రాంతాలకు ట్రాఫిక్‌ను సులభతరం చేయడంలో ఇది చాలా కీలకమైనది. ఇంత ముఖ్యమైన రహదారిపై ఎక్కడ చూసినా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్ల రహదారిగా మార్చే పనిని 2007లో పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) పద్ధతిలో సుమారు రూ. 1,358 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు.ఇది 2014లో పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ఇది హైదరాబాద్‌ను సిద్దిపేట, కరీంనగర్, పెద్దాపల్లి, గోదావరిఖనిలతో కలుపుతూ జైపూర్ మండలంలోని ఇందారంలో ముగుస్తుంది. ఈ రహదారి మొత్తం పొడవు 206.178 కిలోమీటర్లు. జిల్లాలో ఇందారం ఎక్స్‌రోడ్డు నుంచి గోదావరి వంతెన వరకు దూరం సుమారు 7 కిలోమీటర్ల కంటే ఎక్కువగా ఉంటుంది.

### 7 కిలోమీటర్ల పరిధిలో 5 మరణాలు

ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ చివరి వరకు రాజీవ్ రోడ్డుపై 1,067 ప్రమాదాలు జరిగాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వీరిలో 355 మంది మరణించగా, 464 మంది గాయపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని 7 కిలోమీటర్ల పరిధిలో ఈ ఏడాది ఇప్పటివరకు 5 మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. మార్చి 3న వాణిజ్య పన్నుల శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అలపూరి అనురాగ్, పోలీస్ శాఖకు చెందిన లక్ష్మణ్, అంజిబాబు, గణేష్ నిమజ్జనం చూసి ఇంటికి తిరిగి వెళ్తుండగా వారిని ఒక లారీ ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందారు.

### బ్లాక్?స్పాట్‌ల వద్దే ప్రమాదాలు

ఇందారం ఎక్స్?రోడ్ నుంచి గోదావరి వంతెన వరకు ఉన్న నాలుగు లేన్ల రహదారిపై అనేక ప్రమాదకర ప్రదేశాలు ఉన్నాయి. ఇందారం ఎక్స్?రోడ్, టేకుమట్ల ఎక్స్?రోడ్, నజీర్‌పల్లి ఫ్లైఓవర్, ఇందారం , ఐకే-1ఏ మూలమలుపు, అటవీ శాఖ చెక్ పోస్ట్ ప్రాంతాల సమీపంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మార్గం గుండా బొగ్గు, కంకర, బూడిద, ఇసుక, ఇతర రవాణా వాహనాలు ప్రయాణిస్తాయి. ప్రమాదాలను నివారించడానికి పోలీసులు బారికేడ్లు, వేగ పరిమితులు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కానీ వాహనదారులు రహదారి భద్రతా ప్రమాణాలను పాటించకపోవడమే ప్రమాదాలకు కారణంగా కనిపిస్తోంది.

# చిన్నారి జననీ వైద్యానికి అండగా ఉంటాం: కేటీఆర్

**కుల్కచర్ల, నవంబర్ 1 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి జననీ వైద్య చికిత్సకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రామరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నరసింహులు, మల్లమ్మ దంపతుల కుమార్తె జననీ ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. చిన్నారికి మెరుగైన వైద్యం అందించడానికి రూ. 18 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. బాధితుల పేదరికం, కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి వికారాబాద్ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ద్వారా తెలుసుకున్న కేటీఆర్, వెంటనే స్పందించి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

**- ఆందోళన చెందవద్దు.. మెరుగైన వైద్యం అందిస్తాం: కేటీఆర్**

చిన్నారి జననీ ఆరోగ్య పరిస్థితి గురించి తెలిసింది. పేద కుటుంబానికి రూ. 20 లక్షల వైద్య ఖర్చులు భారం కాకూడదు. చిన్నారికి అవసరమైన మెరుగైన వైద్యం అందేలా బీఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటాం. బాధితుల కుటుంబం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు” అని కేటీఆర్ హామీ ఇచ్చారు.



**- కేటీఆర్ స్పందన అభినందనీయం: కొప్పుల మహేష్ రెడ్డి**

రామరెడ్డిపల్లికి చెందిన నరసింహులు కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలా నిరుపేదది. అంత పెద్దమొత్తంలో వైద్య ఖర్చులు భరించడం వారి వల్ల కాదు. ఈ విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన తక్షణమే స్పందించి, వైద్యానికి అయ్యే ఖర్చులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్‌కు ధన్యవాదాలు” అని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.

**- కేటీఆర్, మహేష్ రెడ్డికి బాధితుల కృతజ్ఞతలు**

తన కుమార్తె వైద్యానికి రూ. 20 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో తీవ్ర దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, ఈ సమయంలో తమను ఆదుకునేందుకు ముందుకొచ్చిన కేటీఆర్‌కు, తమ పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి చిన్నారి తండ్రి నరసింహులు దంపతులు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ యువతను పట్టిపీడిస్తున్న 'గంజాయి' మహమ్మారి.

- **వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన...**
- **సరిహద్దులు దాటి పల్లెలకు చేరుతున్న మాదకద్రవ్యాలు..**
- **పరిగి నియోజకవర్గంలో విచ్చలవిడి వాడుతున్నట్టు ఆరోపణలు**
- **విద్యార్థులు, యువతే లక్ష్యంగా గంజాయి వ్యాపారం..**
- **కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికుల విజ్ఞప్తి**



**పరిగి, నవంబర్ 11 ( తెలంగాణ డైలీ న్యూస్ ) :**

నాడు పల్లెలు ప్రశాంతతకు, ఆరోగ్యకరమైన జీవన విధానానికి వేదికలుగా ఉండేవి. కానీ నేడు అదే గ్రామీణ ప్రాంతాలలోకి మాదకద్రవ్యాల మహమ్మారి చొరబడి యువత జీవితాలను తీవ్రంగా నాశనం చేస్తోంది. ఒకప్పుడు కేవలం పట్టణాలు, మెట్రో నగరాలకే పరిమితమైన గంజాయి సంస్కృతి.. ఇప్పుడు వికారాబాద్ జిల్లాలోని పల్లెపల్లెకూ పాకింది. అమాయక యువకులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు గంజాయి రొంపిలోకి దిగి తమ బంగారు భవిష్యత్తును బుగ్గి పాలు చేసుకుంటున్నారు. ?వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గం కేంద్రంగా గంజాయి క్రయవిక్రయాలు ఊపందుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా దోమ మండలంలోని కొన్ని గ్రామాల యువకులు గంజాయికి అలవాటుపడి, దానిని సంపాదించడం కోసం నారాయణపేట జిల్లాలోని మద్దూరు మీదుగా కర్ణాటక సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి అక్కడ నుంచి గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తెచ్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ?మరోవైపు పరిగి, పూడూర్, కుల్కచర్ల మండలాలకు చెందిన కొందరు యువకులు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిసర ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిహద్దుల వద్ద నిఘా లోపం, రవాణా సౌకర్యాలను ఆసరాగా చేసుకుని విక్రేతలు సులువుగా గంజాయిని ఈ ప్రాంతాలకు చేరవేస్తున్నారు.

**- విద్యార్థులే ప్రధాన లక్ష్యంగా...**

ఈ దందా నడుపుతున్న ముఠాలు ప్రధానంగా విద్యార్థులను, నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మొదట సరదాగా అలవాటు చేసి, ఆ తర్వాత వారిని పూర్తిగా బానిసలుగా మారుస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలలో, నిర్మానుష్య ప్రదేశాలలో కొందరు యువకులు గుమిగూడి గంజాయి సేవిస్తున్నట్లు గ్రామీణులు చెబుతున్నారు. ?పెద్ద ఎత్తున స్టూడెంట్స్ ఈ మత్తు పదార్థానికి బానిసలుగా మారుతుండటంతో వారి చదువులు నాశనమవ్వడమే కాకుండా, ఇంట్లో తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదన మిగులుతోంది. గంజాయి కొనుగోలు చేయడానికి డబ్బులు లేక యువకులు చిన్న చిన్న దొంగతనాలకు, నేరాలకు పాల్పడే ప్రమాదం కూడా ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**- పల్లెల్లో పెరుగుతున్న నేర సంస్కృతి...**

గంజాయి మత్తులో యువత తమ నిగ్రహాన్ని కోల్పోయి గొడవలకు దిగుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్లపై హల్‌చల్ చేయడం, ప్రశాంతంగా ఉండే పల్లెల్లో భయాందోళనలు సృష్టించడం పరిపాటిగా మారింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల సమస్య ఏర్పడే అవకాశం ఉందని సీనియర్ పౌరులు హెచ్చరిస్తున్నారు. ?గంజాయి మహమ్మారి మరింత విస్తరించక ముందే జిల్లా పోలీసు యంత్రాంగం, అబ్కారీ (ఎక్సైజ్) అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజాసంఘాలు, గ్రామీణులు కోరుతున్నారు.

**ప్రధాన డిమాండ్లు: ప్రత్యేక నిఘా ఏర్పాటు...**

దోమ, పరిగి, పూడూర్, కుల్కచర్ల మండలాల్లోని సమస్యాత్మక ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలపై పోలీసు, ఎక్సైజ్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలి. ?సరిహద్దుల్లో చెక్‌పోస్టులు నారాయణపేట - కర్ణాటక సరిహద్దుల వద్ద షాద్‌నగర్ వైపు నుండి వచ్చే మార్గాల్లో తనిఖీలను తీవ్రతరం చేయాలి. గంజాయి రవాణా చేస్తున్న ప్రధాన సరఫరాదారులను (సప్లయర్స్), ఏజెంట్లను గుర్తించి వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి.

**- అవగాహన సదస్సులు ఏర్పాటు చెయ్యాలి..**

పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు నిపుణులతో కౌన్సెలింగ్ మరియు అవగాహన సదస్సులు నిర్వహించాలి. ?డీ-ఎడిక్షన్ సెంటర్లు ఇప్పటికే గంజాయికి బానిసలైన యువకులను గుర్తించి వారికి తగిన వైద్యం, కౌన్సెలింగ్ అందించి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి. ?యువత దేశానికి సంపద వంటివారు. అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటుంటే చూస్తూ ఊరుకోలేమని, అధికారులు తక్షణమే స్పందించి వికారాబాద్ జిల్లాను 'గంజాయి రహిత జిల్లా'గా మార్చాలని ప్రజలు గట్టిగా నిరసిస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 10**

765 డి765 డిజి రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచిజాతీయ రహదారుల అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయంపేట నుంచి సిద్దిపేట పరిధిలో ఉన్న 765-ణ, 765-ణ+ రోడ్ల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రోడ్ల నిర్మాణం కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో బాధితులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని, భూముల సర్వే, రికార్డుల పరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.భూములు కోల్పోతున్న బాధితుల వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పరిహా రం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిహారం చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులుసమన్వయంతో పనిచేయాలనిసూచించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులతో పాటు భూములు కోల్పోతున్న రైతులు, బాధితుల ప్రయోజనాలను కూడా పరిరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చిల్లర డబ్బుల కోసం రైతుల జీవితాలతో 'దొంగాట' – ట్రాన్స్‌ఫార్మర్లను దోపిడీ చేస్తున్న ముఠా

**హైదరాబాద్ :**వ్యవసాయానికి భూమి, విత్తనాలు ఎంత ముఖ్యమో, నీరు కూడా అంతే అవసరం. వర్షాలు సమృద్ధిగా కురిస్తే పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అలాగే చెరువులు, కాలువల ద్వారా నీరు అందితే రైతన్నకు ఎలాంటి దిగులు ఉండదు. కానీ పాతాళంలో ఉండే నీటిని బయటకు తీసుకు రావాలంటే మాత్రం ఖచ్చితంగా బోరు మోటారు, దానికి కరెంట్ కావాల్సిందే.ఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరకపోవడంతో కాలువలు, చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. దీంతో రైతులంతా బోర్లు, బావుల మోటార్లపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. వీటికి నిరంతరం విద్యుత్ సరఫరా అందించడంలో ఎంతో కీలకమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతోనే ఇప్పుడు అసలు చిక్కు వచ్చిపడింది. ముట్టుకుంటేనే కాలిపోయేంత విద్యుత్ ప్రసారం జరిగే ఈ నియంత్రికలపైనే కొందరి కన్నుపడింది. మరి వారు వాటిని ఏం చేస్తున్నారు ఎంతో ప్రమాదంతో కూడుకుని ఉండే ఈ ట్రాన్స్‌ఫార్మర్లను వారు ఎలా దోపిడీ చేస్తున్నారనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.అనుమానంతో పోలీసులకు ఫిర్యాదుపొలంలో ఉండే బోరు ఉన్నట్టుండి ఆగిపోవడంతో రైతన్నలు కరెంట్ పోయి ఉంటుందని, కాసేపు ఆగితే మళ్లీ వస్తుందిలే అని ఎదురుచూశారు. సాయంత్రమైనా కరెంట్ ఊసు లేకపోవడంతో ఏదైనా మరమ్మతులు చేస్తున్నారేమోనని లైన్‌మెన్‌కు ఫోన్ చేయగా




అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. మరి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఫీజ్ ఏమైనా పోయి ఉంటుందని అక్కడికి వెళ్లి చూసిన రైతన్నలు షాక్ తిన్నారు. ఎందుకంటే అసలు అక్కడ ట్రాన్స్‌ఫార్మరే లేదు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా స్తంభం వద్ద ఎత్తులో ఉండాల్సిన ట్రాన్స్‌ఫార్మర్ కాస్త పక్కన పొలాల్లో కిందపడి ఉండటం చూసి వారు అయోమయానికి గురయ్యారు. ఇదంతా దోపిడీ దొంగల పనేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు.కూలీ డబ్బులు సరిపోక దొంగతనాలుసల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన షేక్ చాంద్‌పాషా, సాబూనగర్?కు చెందిన సాయికిరణ్, పీఏపల్లికి చెందిన రమావత్ సూర్య హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్, ఇంజాపూర్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. చెడు వ్యవసనాలకు అలవాటుపడిన వీరంతా స్నేహితులుగా మారారు. కూలీ పనుల డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పొలాల్లో ఉండే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అయితే ఎవరూ కాపలా ఉండరని, వాటిని దోచుకుంటే అడిగే వాళ్లే లేరని పక్కా ప్రణాళికతో దోపిడీలు చేయడం ప్రారంభించారు.నల్గొండ జిల్లా వేములపల్లి మండలంలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈ ముఠా ధ్వంసం చేసి అందులోని 300 కిలోల రాగి, 250 లీటర్ల అయిల్ ఎత్తుకెళ్లిపోయారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి.వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 29 కేసులుండగా తెలంగాణలోనే 25 ట్రాన్స్‌ఫార్మర్లు కొల్లగొట్టారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 18 ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి మాయం చేశారు. వేములపల్లి, వాడపల్లి, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, తిరుమలగిరిసాగర్, హాలియా, త్రిపురారం, కనగల్, చింతపల్లి, నేరెడుగొమ్ము, దేవరకొండ ప్రాంతాల్లో ఈ ముఠా దొంగతనాలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## దేశం గర్వించేలా ఖేలో ఇండియా.. అధికారులకు మంత్రి శ్రీహరి కీలక ఆదేశాలు



**హైదరాబాద్, నవంబర్ 10:**
ఖేలో ఇండియా నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరి (మంగళవారం) సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణలో ఖేలో ఇండియా నిర్వహించేందుకు అవకాశం వచ్చిందన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. ఈ విషయంలో డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు.అనవసర ఖర్చులు వద్దని.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించాలని మంత్రి చెప్పుకొచ్చారు. యువతను రీల్స్, బెట్టింగ్ మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలని డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి వాకిటి శ్రీహరి సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎజడఎండీ సోనిబాలాదేవి, వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, స్పోర్ట్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు

## బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్, నవంబర్10:** రాష్ట్రంలో బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాయిలర్ల సర్టిఫికెట్ల గడువు మరో మూడు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 465 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపిందని వివరించింది. దీంతో ఇంధన వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపింది.100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యుత్ కేంద్రాలు, చమురు, గ్యాస్ పరిశ్రమలకు ఊరట కలిగిస్తుంది. అలాగే పెట్రోలియం రిఫైనరీలు, పెట్రోకెమికల్‌తోపాటు ఎరువుల పరిశ్రమలకు వెసులుబాటు కల్పిస్తుంది. 2026, నవంబర్ 30వ తేదీ వరకు మాత్రమే గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ అమలు కానుంది. ఆరు నెలల్లో సర్టిఫికెట్ గడువు ముగిసే బాయిలర్లకు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. భద్రతా ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు మాత్రం తప్పనిసరి అని జారీ చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.

## అక్రమ అండాల దందాపై మహిళా కమిషన్ సీరియస్ – ఐదు ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు జారీ

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో అక్రమ అండాల దందా తీవ్ర కలకలం రేపుతోంది. అమాయకత్వం, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు మహిళల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనలను గాలికొదిలేసి కాసుల కక్కుర్తితో సాగుతున్న ఈ చీకటి వ్యాపారంపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ కొరడా ఝుళిపించింది. ఫెర్టిలిటీ సెంటర్ల నిర్వాకం, ఏజెంట్ల నెట్‌వర్క్‌పై పూర్తిస్థాయి విచారణ చేపట్టింది. ఈ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి.పెళ్లికాని యువతులే లక్ష్యంగా దందాఅక్రమ అండాల సేకరణపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద నేతృత్వంలో జరిగిన కమిషన్ విచారణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఉద్యోగాల పేరుతో యువతులకు ఎరవేస్తున్నట్లు గుర్తించింది. డబ్బు ఆశ చూపి వారిని అండాల విక్రయ కూపంలోకి దించుతున్నట్లు తేల్చింది. పేదరికంతో బాధ పడుతున్న యువతులే లక్ష్యంగా సాగుతున్న ఈ దందాలో ఒక్కొక్కరికి రూ.30 వేల ఆశచూపి




వారి నుంచి అండాలు సేకరిస్తున్నారు.ఈ ముఠా చేతిలో ఆరు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది బాధితులు చిక్కుకోగా ఇందులో 90 శాతం మంది పెళ్లికాని యువతులే కావడం గమనార్హం. వయసు, గుర్తింపును మార్చేందుకు ఏకంగా బాధితుల ఆధార్ కార్డులను సైతం ఫోర్జరీ చేసినట్టు బయటపడింది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రధాన సూత్రధారిగా ఉన్న హుస్సేన్ అనే వ్యక్తిని పట్టుకోవాలని పోలీసులను మహిళా కమిషన్ ఆదేశించింది.5 ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు జారీఅండాల సేకరణలో నిబంధనలు తుంగలో తొక్కిన ఐదు ఫెర్టిలిటీ సెంటర్ల బాగోతం తాజా విచారణలో బట్టబయలైంది. శారద, నర్మద, ఓయాసిస్, ఏఆర్‌టీ, ఇందిర ఫెర్టిలిటీ కేంద్రాలకు నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్ ఆయా ఆసుపత్రుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. ఆసుపత్రుల్లో కనీస రిజిస్ట్రేషన్ పత్రాలు, మహిళల సమ్మతి పత్రాలు లేకపోవడాన్ని తీవ్రంగా పరిగణించింది. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఆసుపత్రి వర్గాలు నీళ్లు నమలడం, విచారణకు బాధ్యులైన యాజమాన్యం రాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపడంపై నేరెళ్ల శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి రికార్డులతో ఫెర్టిలిటీ సెంటర్ల నిర్వాహకులు 13న మళ్లీ విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు.'యువతను రూ.30 వేల కోసం మభ్యపరిచి తమ గర్భాణ్ని, అండాలను అమ్ముకోమని వారిని ప్రేరేపించారు. వారిని గమనిస్తే వారందరూ ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. దాదాపు ఐదు నుంచి ఆరు రాష్ట్రాల నుంచి అమ్మాయిలు ఇక్కడికి వచ్చారు. అందులో పెళ్లికాని అమ్మాయిలే 99 శాతం ఉన్నారు. పెళ్లైన వారు ఒక్కరు లేదా ఇద్దరు ఉన్నారు. ఇలాంటి వాటిని కూడా వాళ్లు లీగల్? గానే చేస్తున్నాము అని చెప్పి సమర్థించుకుంటారు. మరీ దీనికి ప్రభుత్వం ఏ శిక్ష వేస్తోందో? ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం, అలాగే సోసైటీ కూడా ఈ విషయంపై గట్టిగా ఆలోచించాలి" – నేరెళ్ల శారద, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కోర్సు, ఏజెంట్ల పాత్రపైనా కమిషన్ దృష్టిఈ వ్యవహారంలో వైద్యపరమైన ఉల్లంఘనలపై డీఎమ్‌హెచ్‌వో శ్రీనివాస్ సైతం లోతైన విచారణ చేపట్టారు. ఫెర్టిలిటీ సెంటర్లలో అర్హత కలిగిన వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వడం, కనీస వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం లాంటి ఉల్లంఘనలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది.పోలీసుల నుంచి నివేదిక కోరతామని నేరెళ్ల శారద స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో తాగునీటి వృథా.. డెయిరీ సంస్థకు రూ.20 వేల జరిమానా

**హైదరాబాద్ :** ఫ్లోర్ శుభ్రం చేయడానికి తాగునీటిని వాడిన అక్షయకల్ప సంస్థకు జరిమానా జూబ్లీహిల్స్‌లో రూ.20,000 ఫైన్ విధించిన జలమండలి అధికారులు జరిమానాతో పాటు మురుగునీటి కనెక్షన్‌ను తాత్కాలికంగా తొలగింపు వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి వృథాపై నగరవ్యాప్తంగా కఠిన తనిఖీలు నీటి దుర్వినియోగంపై ఫిర్యాదులకు వాట్సాప్ నంబర్ జారీహైదరాబాద్‌లో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి (హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ) అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లో తాగునీటిని ఫ్లోర్ శుభ్రం చేయడానికి వినియోగించినందుకుగాను ప్రముఖ సంస్థ అక్షయకల్ప ఫార్మ్ అండ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.20,000 జరిమానా విధించారు.జూబ్లీహిల్స్ రోడ్ నెం.70లోని జర్నలిస్ట్ కాలనీలో ఉన్న అక్షయకల్ప ప్రాంగణంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటిని నేల శుభ్రపరచడానికి వాడుతున్నట్లు గుర్తించి, వెంటనే




జరిమానా విధించారు. అంతేకాకుండా నిబంధనల ప్రకారం ఆ సంస్థ మురుగునీటి కనెక్షన్‌ను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి తనిఖీలను ముమ్మరం చేసింది. తాగునీటిని కేవలం తాగడానికి, వంట అవసరాలకు మాత్రమే వినియోగించాలని నగరవాసులకు, వాణిజ్య సంస్థలకు స్పష్టం చేసింది. ఫ్లోర్ క్లీనింగ్, వాహనాలు కడగడం, తోటపని, నిర్మాణ పనులకు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నుంచి సరఫరా అయ్యే ట్రీటెడ్ వాటర్‌ను వాడుకోవాలని సూచించింది.నగరవ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఎక్కడైనా తాగునీటి వృథా జరుగుతుంటే, దానికి సంబంధించిన ఫొటోలు లేదా వీడియోలతో 99499 30003 అనే వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు.

## కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌కు ఈడీ షాక్.. రూ.18.33 కోట్ల ఆస్తులు అటాచ్

**హైదరాబాద్, నవంబరు 10 :**
కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ కేసులో ఈడీ అధికారులు చర్యలు చేపట్టారు. కల్లం పేరిరెడ్డి, కుటుంబ సభ్యులు, అనుచరుల ఆస్తులపై కొరడా ఝుళిపించారు. రూ.18.33 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆస్తులను జప్తు చేశారు. బ్యాంకు రుణాల మోసం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్నారు. 2010 – 2013 మధ్య ఎస్‌బీహెచ్ నుంచి రూ.24.57 కోట్ల రుణాలను ఈ గ్రూపు సంస్థలు పొందిన విషయం తెలిసిందే. నకిలీ, ఫోర్జరీ ఆస్తిపత్రాలను తనఖాగా కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ పెట్టి రుణాలు పొందినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.బ్యాంకుకు రూ.18.33 కోట్ల నష్టం కలిగించినట్లు కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. కల్లం మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ రామబ్రహ్మ మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ వినాయక ట్రేడర్స్ పేరుతో రుణాలు తీసుకున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. బంధువులు, ఉద్యోగులు, అనుచరుల పేర్లతో సుమారు 26 సంస్థలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మూడు సంస్థల క్యాష్ క్రెడిట్ ఖాతాల నుంచి రూ.23.81 కోట్ల నగదును ఉపసంహరించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. కార్మికులు, అకౌంటెంట్లు, కల్లం పేరిరెడ్డి పేర్లతో నగదు విత్‌డ్రా చేసినట్లు గుర్తించారు. రుణాల సొమ్ముతోనే పలు స్థిరాస్తులను కొనుగోళ్లు చేసినట్లు దర్యాప్తులో ఈడీ అధికారులు వెల్లడించారు. బంధువులు, అనుచరుల పేర్లకు ఎలాంటి నగదు చెల్లించకుండానే ఆస్తులను బదిలీ చేసినట్లు తెలిపారు.




## పట్టభద్రులకు ఊరట: తెలంగాణలో ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు పొడిగింపు



**హైదరాబాద్ :**తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల అర్హులైన పట్టభద్రులు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు తమ ఓటును నమోదు చేసుకునే అవకాశం లభించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్–ఖమ్మం–నల్గొండ, మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ పోర్టల్ మొరాయించడంతో, పలు రాజకీయ పార్టీలు, పట్టభద్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి దరఖాస్తులకు నవంబర్ 6 ఆఖరి తేదీ అయినప్పటికీ, తాజా పరిస్థితుల దృష్ట్యా ఆ గడువును పొడిగించారు.

# 9 సార్లు ఛాన్స్ ఇచ్చిన కాంగ్రెస్.. పార్టీ కార్యక్రమాలకు దూరంగా చిన్నారెడ్డి!

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో మరో సీనియర్ నేత వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు డాక్టర్ జీ. చిన్నారెడ్డి ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు నిర్వహించిన ఆయన.. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల తర్వాత మౌనం పాటిస్తుండటంతో అసలు ఏం జరుగుతోందనే చర్చ మొదలైంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి తరహాలో చిన్నారెడ్డి కూడా పార్టీకి దూరమయ్యే ఆలోచనలో ఉన్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.9 సార్లు అవకాశం.. కీలక పదవుల్లో బాధ్యతలు!డాక్టర్ జీ. చిన్నారెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉంది. 1985 నుంచి ఎన్నికల రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయనకు పార్టీ పలుమార్లు అవకాశాలు కల్పించింది. మొత్తం ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం ఇచ్చింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా కూడా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ ఏర్పడిన




తర్వాత పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగానూ పనిచేశారు. పార్టీ అధిష్ఠానానికి సన్నిహితుడిగా గుర్తింపు పొందిన చిన్నారెడ్డి.. ఇటీవల వనపర్తి రాజకీయ పరిణామాల నేపథ్యంలో వార్తల్లో నిలిచారు. ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, పార్టీ వ్యవహారాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి ప్రభుత్వం తొలగించింది. దీంతో చిన్నారెడ్డి రాజకీయ ప్రస్థానంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# జనరల్ న్యూస్


## అభిమానులకు నిరాశ.. టాస్ తర్వాత రద్దయిన మూడో వన్డే!



భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో మూడో మ్యాచ్ అభిమానులకు నిరాశ మిగిల్చింది. మ్యాచ్ నిర్వహించేందుకు అంపైర్లు చాలాసేపు మైదాన పరిస్థితులను పరిశీలించారు. వర్షం తగ్గుతుందేమోనని ఎదురుచూసినా, ఆట ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు కనిపించలేదు. దీంతో ఇరు జట్ల కెప్టెన్ల వద్దకు వెళ్లిన అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా తెలియజేశారు.

మ్యాచ్ రద్దు నిర్ణయం వెలువడిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకుంటూ మైదానం వీడారు. మరోవైపు గ్రౌండ్స్‌మెన్ వర్షం నీటిని తొలగించేందుకు ఉపయోగించిన మాప్ బ్లిక్స్‌తో సరదాగా గడుపుతూ కనిపించారు. చివరి వరకు ఎదురుచూసినా ఫలితం లేదుగా..! మ్యాచ్ సమయంలో వర్షం కొద్దిసేపు తగ్గడంతో ఆట ప్రారంభమవుతుందనే ఆశలు కలిగాయి. అయితే ఆ ఆశలు ఎక్కువసేపు నిలవలేదు. వర్షం మళ్లీ అడ్డుపడటంతో మైదానం ఆటకు సిద్ధం కాలేదు. చివరకు అంపైర్లు పరిస్థితిని అంచనా వేసి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌దే సిరీస్.. న్యూజిలాండ్‌కు మరో అవకాశం..! మూడో వన్డే రద్దు కావడంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంతో కొనసాగుతోంది. ఈ ఫలితంతో న్యూజిలాండ్ ఇక సిరీస్‌ను కోల్పోయే అవకాశం లేదు. అయితే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే సిరీస్‌ను 2-2తో సమం చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు భారత్ మిగిలిన మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచినా సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో విజయాలు సాధించిన టీమిండియా సిరీస్‌పై పట్టు సాధించింది. మూడో మ్యాచ్ రద్దు కావడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌దే అభిమానులు మరో పోరును చూడలేకపోయారు. ఇప్పుడు అందరి దృష్టి తదుపరి వన్డేపై పడింది. న్యూజిలాండ్ సిరీస్‌ను సమం చేస్తుందా? లేక భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

## ఉద్యోగం పోయిందా? నో టెన్షన్.. ఎప్పటికీ డిమాండ్ ఉండే 8 వ్యాపారాలు



ఒకప్పుడు ఉద్యోగం అంటే జీవితం స్థిరపడిపోయినట్లే. కానీ నేటి ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ప్రభావం ఉద్యోగాలపై పడుతోంది, ద్రవ్యోల్బణం పెరుగుతున్నా జీతాలు మాత్రం పెరగడం లేదు. ఇలాంటి తరుణంలో కేవలం ఒకే ఒక ఆదాయ వనరుపై ఆధారపడటం అత్యంత ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రేపు ఏం జరుగుతుందో మనం నియంత్రించలేకపోవచ్చు. కానీ ఎలాంటి పరిస్థితులు వచ్చినా డిమాండ్ ఉండే పనులను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం.ప్రపంచం మారుతున్నా, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా కొన్ని మౌలిక అవసరాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఆహారం, దుస్తులు, ఆరోగ్యం, విద్య వంటివి ఏ ూ× వచ్చినా, ఆర్థిక సంక్షోభం వచ్చినా, లాక్‌డౌన్‌లు వచ్చినా ప్రజలకు తప్పనిసరి. సరిగ్గా ఇలాంటి అవసరాల చుట్టూనే సక్సెస్ అయ్యే వ్యాపారాలను నిర్మించుకోవాలి. అయితే చాలా మంది వ్యాపారాన్ని కూడా ఒక ఉద్యోగం లాగే భావిస్తుంటారు. దీన్ని నివారించడానికి ట్రిప్ టెస్ట్ అనే ఒక పరీక్షను పరిగణనలోకి తీసుకోవాలి.ట్రిప్ టెస్ట్ అంటే ఏమిటి?మీకు ఒక వ్యాపారం ఉందనుకుందాం. మీరు రెండు వారాల పాటు పని చేయకుండా వెకేషన్‌కు వెళ్లారు. మీ ఫోన్, ల్యాప్‌టాప్ స్విచ్ఛాఫ్ చేసి, ఎవరికీ తెలియకుండా విశ్రాంతి తీసుకున్నారు. రెండు వారాల తర్వాత తిరిగి వచ్చి మీ బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసినప్పుడు, మీకు డబ్బు వచ్చి ఉంటే అది నిజమైన వ్యాపారం. ఒకవేళ రాకపోతే, అది కేవలం మీరు స్వయంగా సృష్టించుకున్న ఒక ఉద్యోగం మాత్రమే. ఒక మొబైల్ రిపేర్ మెకానిక్ లేదా ట్యూషన్ టీచర్ రెండు వారాలు పని చేయకపోతే వారి ఆదాయం ఆగిపోతుంది. అంటే వారు ఒక సిస్టమ్‌ను నిర్మించకుండా, తమకు తామే ఒక ఉద్యోగాన్ని సృష్టించుకున్నారు. నిజమైన వ్యాపారం అంటే మీరు ఉన్నా లేకపోయినా ఒక పక్కా సిస్టమ్ పనిచేస్తూ, మీకు నిరంతరం ఆదాయాన్ని అందిస్తూ ఉండాలి. ఈ టెస్ట్‌ను పాస్ చేసే 8 వ్యాపార ఆలోచనలను ఇప్పుడు చూద్దాం.సాధారణ టిఫిన్ సర్వీస్ లా కాకుండా, క్లౌడ్ కిచెన్‌లు సిస్టమ్ ఆధారితమైనవి. మీరు వంట చేయరు, మీ చెఫ్ చేస్తారు. డెలివరీ భాగస్వాములు ఆహారాన్ని వినియోగదారులకు చేరవేస్తారు. ఒకే కిచెన్ సెటప్‌తో స్విగ్గీ, జొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో బహుళ బ్రాండ్‌లను నడపవచ్చు (ఉదాహరణకు, బిర్యానీ, మోమోస్, సలాడ్‌లు). మూడు నుండి ఐదు లక్షల పెట్టుబడితో చిన్న కిచెన్, ఇద్దరు చెఫ్‌లు, ప్యాకేజింగ్ సామగ్రితో దీన్ని ప్రారంభించవచ్చు. రెబెల్ ఫుడ్స్ (ఫాసోస్, బెహ్రూజ్ బిర్యానీ) వంటి కంపెనీలు ఈ మోడల్‌తో వేల కోట్ల విలువైన సంస్థలుగా ఎదిగాయి.ప్రతి ఇల్లు, ఆఫీస్, షాప్, హాస్పిటల్స్‌లో ఏసీలు సర్వసాధారణం. ఏసీల అమ్మకాలు పెరుగుతున్న కొద్దీ వాటి నిర్వహణ, సర్వీసింగ్ అవసరం కూడా పెరుగుతుంది. ఒక ఏసీకి సంవత్సరానికి కనీసం రెండుసార్లు సర్వీసింగ్ అవసరం. కేవలం రిపేర్లు కాకుండా, యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులు (ూవీజ) తీసుకోవడం ద్వారా నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. ఒక 200 మంది ూవీజ కస్టమర్ల నుండి సంవత్సరానికి సుమారు రూ.8 లక్షలు సంపాదించవచ్చు. చిన్న షాప్, ఇద్దరు ముగ్గురు టెక్నీషియన్లు, బేసిక్ టూల్ కిట్‌తో దీన్ని ప్రారంభించవచ్చు.

## కోహ్లీతో మాట్లాడిన తర్వాతే రిటైర్మెంట్ నిర్ణయం.. కేన్ మామా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసిన ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ కేన్ విలియమ్సన్ . మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినప్పటికీ వ్యక్తిగతంగా వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. తాజాగా తన అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ నిర్ణయం వెనుక కోహ్లీతో జరిగిన సంభాషణ కీలకంగా మారిందని న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకునే ముందు కోహ్లీతో మాట్లాడినట్లు తెలిపాడు.

రిటైర్మెంట్‌కు ముందు కోహ్లీతో ప్రత్యేక సంభాషణ..!

'బిట్వీన్ ది టూ బీర్స్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన విలియమ్సన్.. తనకు నమ్మకమైన వ్యక్తులతో రిటైర్మెంట్ గురించి చర్చించినట్లు చెప్పాడు. ఈ క్రమంలో ప్రకటన చేయడానికి ఒక రోజు ముందు విరాట్ కోహ్లీతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించాడు.కోహ్లీతో జరిగిన సంభాషణ తనకు అద్దంలో చూసుకున్న అనుభూతిని కలిగించిందని పేర్కొన్నాడు. ఇన్నేళ్ల క్రికెట్ ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలు, వ్యక్తిగత భావాలు, కెప్టెన్సీ బాధ్యతల గురించి ఇద్దరూ చర్చించుకున్నట్లు వివరించాడు. ఆ సంభాషణ తర్వాత తన భార్య హోటల్ గదిలోకి వచ్చినప్పుడు.. ఇక రిటైర్మెంట్ ప్రకటించాల్సిన సమయం వచ్చిందని చెప్పినట్లు విలియమ్సన్ గుర్తుచేసుకున్నాడు.

మా ఇద్దరి జీవిత పయాణం ఒకేలా సాగింది..!

విరాట్ కోహ్లీతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేన్ తెలిపాడు. ఇద్దరూ దాదాపు ఒకే కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదిగారని, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టారని చెప్పాడు. అంతేకాకుండా ఇద్దరికీ ఒకే సమయంలో పిల్లలు కలగడం వంటి వ్యక్తిగత అనుభవాలు కూడా ఉన్నాయని వెల్లడించాడు.తన జట్టులోని ఆటగాళ్లతోనూ కొన్ని విషయాలు పంచుకోవచ్చని, కానీ తనలాంటి పరిస్థితులను ఇన్నేళ్లపాటు అనుభవించిన వ్యక్తితో మాట్లాడటం ప్రత్యేకమని పేర్కొన్నాడు. కోహ్లీతో ఎలాంటి సంకోచం లేకుండా తన మనసులోని భావాలను పంచుకోగలిగానని వివరించాడు.10 వేల టెస్ట్ పరుగుల లక్ష్యం కోసం ఆడలేదు..!తన టెస్ట్ కెరీర్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకోవాలనే వ్యక్తిగత లక్ష్యం ఎప్పుడూ లేదని విలియమ్సన్ స్పష్టం చేశాడు. ఆ సంఖ్య కోసం క్రికెట్ ఆడలేదని తెలిపాడు. తన దృష్టిలో విజయవంతమైన కెరీర్ అంటే కేవలం పరుగులు, సెంచరీలు, బ్యాటింగ్ సగటులు మాత్రమే కాదని అభిప్రాయపడ్డాడు.ఒక దశలో ఆటపై ఉన్న సహజమైన ఆసక్తి తగ్గి, ఇతరుల కోసం లేదా రికార్డుల కోసం ఆడుతున్నామనే భావన కలిగితే ఆ విషయాన్ని గుర్తించాలని కోహ్లీతో జరిగిన చర్చ తనకు స్పష్టం చేసిందని తెలిపాడు.కోహ్లీ కంటే ఎక్కువ టెస్ట్ పరుగులు చేసిన విలియమ్సన్..!కేన్ విలియమ్సన్ తన టెస్ట్ కెరీర్‌లో 9,515 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ 9,230 పరుగులు చేశాడు. ఇక వన్డేల్లో విలియమ్సన్ ఖాతాలో 7,256 పరుగులు ఉన్నాయి. టీ20ల్లో 2,775 పరుగులు సాధించాడు.ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాల మధ్య ఉన్న స్నేహం, ఒకరి అనుభవాలు మరొకరికి ఎలా ఉపయోగపడ్డాయో విలియమ్సన్ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి.

## పీఎం కిసాన్ లబ్ధిదారులకు అలర్ట్.. రూ.2 వేలు అకౌంట్లో పడకపోతే ఇలా చేయండి.. మీ ప్రాబ్లం క్లియర్..




కేంద్ర ప్రభుత్వం గత నెలలో పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లలో జమ చేసిన విషయం తెలిసిందే. 24వ విడత నగదును అక్టోబర్ 30వ తేదీన రిలీజ్ చేసింది. గుజరాత్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుల అకౌంట్లలోకి రూ. 2 వేల చొప్పున ప్రధాని మోదీ రిలీజ్ చేశారు. దీపావళికి ముందే తమ అకౌంట్లలో నగదు జమ కావడంతో రైతుల ఆనందం వ్యక్తం చేశారు. అయితే కొంతమంది ఈ డబ్బులు ఇంకా అకౌంట్లలో జమ కాలేదు. దీంతో అలాంటివారు ఆందోళన పడుతున్నారు. విడుదల చేసి 10 రోజులు దాటినా డబ్బులు అందకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. కొన్ని కారణాల వల్ల నగదు నిలిచిపోవచ్చు. దీంతో కారణమేంటనేది తెలుసుకుని పరిష్కరించుకుంటే మీ సమస్య తొలగిపోతుంది. వెంటనే మీ ఖాతాలో డబ్బులు జమ అయ్యే అవకాశముంటుంది.కారణాలు ఇవే..-కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ లబ్ధిదారులకు ఈకేవైసీని తప్పనిసరి చేసింది. నిజమైన లబ్ధిదారులకే నగదు అందించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ పెండింగ్‌లో ఉంటే నగదు నిలిచిపోతాయి. దీని వల్ల మీ అకౌంట్లో జమ కావు. ఇలాంటివారు కామన్ సర్వీసెస్ సెంటర్ లేదా మీ సేవా కేంద్రాలకు వెళ్లి కేవైసీ పూర్తి చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్ లేదా యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. మీ ఆధార్, మొబైల్, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ ఉంటే సరిపోతుంది.-పీఎం కిసాన్ పోర్టల్‌లో ల్యాండ్ సీడింగ్ జరిగి ఉండాలి. మీ భూమి ధృవీకరణ పూర్తి కాకపోతే మీ మండలంలోని వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించండి. మీ పత్రాలను తనిఖీ చేసి పోర్టల్‌లో భూమి ధృవీకరణను అప్డేట్ చేసుకోండి-బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి. ఒకవేళ అనుసంధానం చేయకపోతే ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంటుంది. ఈ బ్యాంక్ శాఖను సంప్రదించి ఇది పూర్తి చేసుకోండి ఎన్‌పీసీఐ ఆప్షన్ యాక్టివ్ చేసుకోండిడబ్బులు అందకపోతే ఏం చేయాలి..?మీరు పై పనులన్నీ పూర్తి చేసిన తర్వాత కూడా డబ్బులు అందకపోతే పీఎం కిసాన్ హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించండి. 011-24300606 నెంబర్ కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. లేదా పీఎం కిసాన్ గ్రీవెన్స్ ఎంక్వైరీ ఫామ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. పీఎం రిజిస్ట్రేషన్ నెంబర్, మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేయడం ద్వారా పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం గ్రీవెన్స్ పోర్టల్ ఓపెన్ చేయండి. అనంతరం మీ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా ఎంటర్ చేసి గెట్ ఓటీపీపై క్లిక్ చేయండి. మీ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేసి ఫిర్యాదు చేయండి..

## ఐపీఎల్‌లో నా రియాక్షన్స్ సహజమే.. ట్రోల్స్‌పై కావ్య మారన్ క్లారిటీ




సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్, మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ పెళ్లి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్ 10, 11 తేదీల్లో గ్రీస్‌లో ఈ వేడుకలు జరగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వివాహానికి హాజరయ్యేందుకు సూపర్ స్టార్ రజినీకాంత్, తమిళనాడు రాజకీయ నేతలు సహా పలువురు ప్రముఖులు చెన్నై నుంచి బయలుదేరినట్లు తెలుస్తోంది. మరోవైపు నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. కావ్య మారన్, అనిరుధ్ వివాహ వేడుక కోసం చెన్నై ఎయిర్ పోర్టు ప్రముఖుల రాకతో సందడిగా మారింది. రజినీకాంత్ తన కుమార్తె ఐశ్వర్యతో కలిసి గ్రీస్‌కు బయలుదేరారు. మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ కూడా గ్రీస్ ప్రయాణమైనట్లు వీడియోలు బయటకు వచ్చాయి. వీరు దుబాయ్ మీదుగా గ్రీస్ చేరుకోనున్నట్లు సమాచారం. నవంబర్ 10, 11 తేదీల్లో జరిగే వేడుకల అనంతరం నవంబర్ 13న చెన్నైకి తిరిగి వస్తారని కథనాలు పేర్కొంటున్నాయి.

నవంబర్ 10, 11 తేదీల్లో వివాహ వేడుకలు

గ్రీస్‌లో జరిగే వివాహ వేడుకలను అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించనున్నట్లు సమాచారం. అతిథుల విమాన ప్రయాణాలు, వసతి, ఇతర ఏర్పాట్లను మారన్ కుటుంబమే పర్యవేక్షిస్తున్నారు. ఈ వేడుకలు గ్రీస్‌లోని ఏ ప్రాంతంలో జరుగుతాయనే విషయంలోనూ రకరకాల ప్రచారాలు వచ్చాయి.ఐపీఎల్‌లో కావ్య ఎమోషన్స్‌పై మీమ్స్ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడుతున్నప్పుడు కావ్య మారన్ స్పందించే తీరు అభిమానులకు బాగా పరిచయం. జట్టు గెలిస్తే ఆనందం, ఓడితే నిరాశ.. ఆమె ముఖంలో కనిపించే భావాలు సోషల్ మీడియాలో మీమ్స్‌గా మారుతుంటాయి. అయితే వాటిని తాను సరదాగా తీసుకుంటానని గతంలో ఓ ఇంటర్వ్యూలో కావ్య చెప్పింది. మ్యాచ్ సమయంలో తన స్పందనలు సహజమైనవేనని వివరించింది. ఆఫీసుల్లో షేర్ల ధరలు పెరిగినా, తగ్గినా ఉద్యోగులు ఎలా స్పందిస్తారో.. స్టేడియంలో అభిమానులు కూడా అలాగే భావోద్వేగాలకు లోనవుతారని తెలిపింది. సన్‌రైజర్స్ జట్టు విషయంలో తన మనసంతా అక్కడే ఉంటుందని, విజయాలు, ఓటములు తనపై ప్రభావం చూపుతాయని చెప్పింది.

నవంబర్ 21న చెన్నైలో గ్రాండ్ రిసెప్షన్

గ్రీస్‌లో వివాహ వేడుకల తర్వాత నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. కావ్య తల్లిదండ్రులు, సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్, కావేరి మారన్ ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం అక్టోబర్‌లో అధికారికంగా వెల్లడించింది. బంధుత్వం ఉండటంతో ఈ వేడుకకు సినీ రంగంలోనూ ప్రాధాన్యం ఏర్పడింది.

## ధంతేరస్‌కు ముందు పడిపోయిన బంగారం, వెండి ధరలు..



ధంతేరస్‌కు, దీపావళి పండుగలకు ముందు పసిడి ప్రియులకు ఊరట లభించింది. రికార్డ్ స్థాయిల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. పండుగ వేళ ఆభరణాలు లేదా పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఇది మంచి అవకాశమా లేక ధరలు మరింత తగ్గే వరకు వేచి చూడాలా అనే దానిపై మార్కెట్ నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.ధరల్లో భారీ పతనం:మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో బంగారం ధరలు ఒక్కసారిగా క్షీణించి, రూ.1.40 లక్షల దిగువకు పడిపోయాయి. అలాగే వెండి ధరలు కూడా భారీగా పడిపోయి కిలోకి సుమారు రూ.1.80 లక్షల దిగువకు చేరాయి. జనవరి నెలలో నమోదైన గరిష్ట రికార్డులతో పోలిస్తే వెండి మరియు బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు ఈ ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

ఇప్పుడు కొనాలా? వేచి చూడాలా?కొనుగోలుదారులకు అనుకూలం: ధంతేరస్ సందర్భంగా బంగారం లేదా వెండి కొనుగోలు చేయాలని భావించే వారికి ప్రస్తుత ధరల తగ్గుదల మంచి ఊరటని ఇస్తుంది. రికార్డ్ గరిష్ట ధరలతో పోలిస్తే ఇప్పుడు రేట్లు తక్కువగా ఉండటంతో వినియోగదారులు ముందుకు వస్తున్నారు.మార్కెట్ నిపుణుల సలహా: నిపుణుల అభిప్రాయం ప్రకారం, పండుగ రోజు ఒక్కరోజే మొత్తం కొనుగోలు చేయకుండా, అవసరాన్ని బట్టి విడతలవారీగా కొనుగోలు చేయడం శ్రేయస్కరం. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కల్పిస్తుంది. దీపావళి, ధంతేరస్ వేళ బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ధరల సవరణ ఒక మంచి కొనుగోలు అవకాశాన్ని అందిస్తోందని అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఆభరణాల కోసం సాధారణంగా 22-క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీూ హాల్‌మార్క్ స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.చెప్పవచ్చు.అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీూ హాల్‌మార్క్, స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.

## బిగ్ బాస్ వల్ల నాకు ఏం ఉపయోగం లేదు



సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తానా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫొటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

## ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది



ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుం్కొంటు న్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం ("పిల్లల కోసం సినిమా తీయడం") మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని స్పష్టమవుతోందని, కాబట్టి చిత్రనిర్మాతలు తమ సొంత నమ్మకాన్ని అనుసరించడమే సరైన మార్గమని ఆర్జీవీ అన్నారు.

## పరస్పర అంగీకారంతో విడిపోతున్నాం..' పవన్ కల్యాణ్ -- అనా కొణిదెల విడాకుల ప్రకటన




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల (అనా లెజ్నెవా) తమ వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించారు. దాదాపు 13 ఏళ్ల పాటు కొనసాగిన తమ వివాహ బంధం నుంచి విడిపోవాలని పరస్పర అవగాహన, గౌరవంతో నిర్ణయం తీసుకున్నట్లు ఇద్దరూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సోమవారం (నవంబర్ 9) రాత్రి ఈ ప్రకటన వెలువడటంతో సినీ, రాజకీయ వర్గాల్లో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది.పవన్ కల్యాణ్, అనాకొణిదెల తమ శ్రేయోభిలాషులు, సన్నిహితులను ఉద్దేశించి సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జీవితంలో ఎంతో ముఖ్యమైన కాలాన్ని కలిసి గడిపామని, ఇప్పుడు పరస్పర అవగాహన, గౌరవంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని అందులో పేర్కొన్నారు. వైవాహిక బంధం ముగిసినప్పటికీ మంచి స్నేహితులుగా కొనసాగుతామని స్పష్టం చేశారు. తమ పిల్లలకు అంకితమైన తల్లిదండ్రులుగా బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలిపారు. పిల్లల సంతోషం, సంక్షేమమే తమ ఇద్దరి ఉమ్మడి ప్రాధాన్యతగా ఉంటుందని వెల్లడించారు. ఈ వ్యక్తిగత పరిణామం సమయంలో తమ గోప్యతను గౌరవించాలని అభిమానులు, శ్రేయోభిలాషులను కోరారు. తమ ప్రయాణంలో ఇన్నాళ్లూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.విడిపోవడానికి కారణమేంటి?పవన్ కల్యాణ్, అనా కొణిదెల విడిపోవడానికి గల కారణాలను సంయుక్త ప్రకటనలో వెల్లడించలేతమ ప్రయాణంలో ఇన్నాళ్లూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకదు. వ్యక్తిగత విషయాలపై ఎలాంటి వివరాలు కూడా అందులో ప్రస్తావించలేదు. అలాగే విడాకుల చట్టపరమైన ప్రక్రియ, పిల్లల సంరక్షణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈ నిర్ణయం పరస్పర అంగీకారంతో తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు కూడా సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మా నాన్న ఇద్దరు భార్యలను బాగా చూసుకున్నారు.




సినీ రంగంలో నటిగా కెరీర్ ప్రారంభించిన వనిత, ఆ తర్వాత తెర వెనుక వైపు అడుగులు వేశారు. ప్రముఖ దర్శకుడు పి. వాసు గారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరి దాదాపు పది సినిమాలకు పనిచేశారు. ఆ అనుభవమే తనకు ఒక పెద్ద ఫిల్మ్ స్కూల్ లాగా ఉపయోగపడిందని, అక్కడ దర్శకత్వం, నటన, వివిధ సాంకేతిక విషయాలపై పూర్తి అవగాహన పెంచుకున్నానని తెలిపారు. తర్వాత ఆమె కార్పొరేట్ రంగానికి మారి మీడియా మార్కెటింగ్, బ్రాండింగ్, పీఆర్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో సత్తా చాటారు. ఇండియాలోనే నంబర్ వన్ సీజీ అండ్ డీఐ కంపెనీ అయిన 'ప్రైమ్ ఫోకస్'లో సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు డీఐ (డిజిటల్ ఇంటర్మీడియట్) టెక్నాలజీని పరిచయం చేయడంలో ఆమె అత్యంత కీలక పాత్ర పోషించారు.తన బాల్యం గురించి మాట్లాడుతూ... తండ్రి విజయకుమార్ తన ఇద్దరు భార్యలను సమానంగా గౌరవించారని, ఎటువంటి కలహాలు లేకుండా ఒకే ఇంట్లో ఉత్తమ స్నేహితుల్లా, అక్కాచెల్లెళ్లలా జీవించారని చెప్పారు. "నేను అరుణ్ వాళ్ళ అమ్మను 'పెద్దమ్మ' అని, నా సొంత తల్లిని 'అమ్మ' అని పిలిచేదాన్ని. మా కుటుంబంలో ఎంతో సంతోషకరమైన వాతావరణం ఉండేది" అని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో సోషల్ మీడియా లేకపోవడం, కుటుంబంలో స్పష్టమైన అనుబంధాలు ఉండటం వల్ల తమకు బయటి నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదన్నారు. చిన్నతనంలో ఎలాంటి సమస్యలు లేనప్పటికీ, పెద్దయ్యాక వివాహాలు, సంబంధాల విషయంలో ఊహించని మలుపులు ఎదురయ్యాయని వనిత వివరించారు.18-19 ఏళ్ల పిన్న వయసులోనే వివాహం జరగడం, వెంటనే తల్లి కావడం, ఆ సమయంలో కుటుంబ మద్దతు లేకపోవడంతో తీవ్ర కష్టాలను అనుభవించాల్సి వచ్చిందన్నారు. తమ కుటుంబం చాలా ఆర్థడాక్స్ కావడం, తల్లి కఠినంగా ఉండటంతో స్వేచ్ఛను కోరుకున్నానని తెలిపారు. 80ల కాలంలో తల్లిదండ్రులు పిల్లలతో అంత ఓపెన్‌గా మాట్లాడేవారు కాదని, అందుకే తాను ఇప్పుడు ఒక తల్లిగా తన పిల్లలతో స్నేహితురాలిగా ఉంటూ ప్రతీ విషయాన్ని పంచుకుంటున్నానని చెప్పారు. జీవితంలో సర్దుబాట్లు, రాజీలు అవసరమే, కానీ టాక్సిక్ సంబంధాలలో బంధీగా ఉండకూడదు" అనే విషయాన్ని స్పష్టం చేస్తూ, అప్పట్లో ఈ తరహా అవగాహన లేకపోవడం వల్లే చాలా మంది మహిళలలాగే తాను కూడా నష్టపోయానని తెలిపారు.

## ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ా:ూ.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జీ5బ్లైండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయ 1.5 (బెంగాలీ ) -- నవంబర్ 13

## మమిత బైజు అసలు పేరు ఏంటో తెలుసా.?



సినిమా ఇండస్ట్రీలో ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించుకునే హీరోయిన్లు చాలా తక్కువ మంది ఉంటారు. అలాంటి వారిలో మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు ఒకరు. 'ప్రేమలు' సినిమాతో కుర్రకారుకు ఫేవరెట్‌గా మారిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది.తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన మమిత.. తాజాగా తన పేరు వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను బయటపెట్టింది. అసలు తన పేరు మమిత కాదని, చిన్నప్పుడే జరిగిన ఓ పొరపాటు కారణంగా పేరు మారిపోయిందని వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయింది. ఈ విషయాన్ని మమిత ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయిందిరీను పాత్రలో తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా తెలుగు వెర్షన్ విడుదలైన తర్వాత ఇక్కడి ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరైంది.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.